18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 15 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# వరి రైతుకు గిట్టుబాటు కరువాయే..!

మండలంలో 4756 హెక్టార్ల పైగా వరి సాగు



**ఆందోళనలో రైతులు.. గిట్టుబాటు కాని వ్యవసాయం**

**గతేడాది 75 కేజీల బస్తా ధర రూ.2వేలు పైనే**

**ప్రస్తుతం అమాంతం పడిపోయిన ధరలు**

**పెట్టుబడి కూడ వచ్చేలా లేదని అన్నదాతల ఆవేదన**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అధికారంలో లేనప్పుడు రైతులపై లేనిపోని ప్రేమలు చూపి, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత అన్నదాతలకు ఒక్క రూపాయి కూడా సాయం చేసిన దాఖలాలు లేవు అని రైతులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు భరోసా వంటి పథకాలకు కూడా ఎగనామం పెట్టింది. కిందటేడాది ఒక 75 కేజీల బస్తా ధ్యానం ధర రూ.ఎ.2000 పైగా పలికిన ధర ఈ ఏడాది మాత్రం 1500 నుండి 1700 మధ్యలో పలుకుతుంది.ఓ పక్క రైతులకు అన్నదాత సుఖీభవ రాక మరోపక్క పెట్టిన పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి లేక వరి రైతులు పంటను అమ్మాల వద్దా అనే ఆలోచనలో పడిపోయారు.

మండలంలోని 24 పంచాయతిలలో మొత్తం 4756 హెక్టార్ల మేర వరిసాగు చేశారు. మండలంలోని చిల్లకూరు చెంబేడు, మిగతా 8లో

> గత ఏడాది మురిపించిన వరి ఈ ఏడాది రైతులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఒక ఎకరా వరి సాగు మీద వేలల్లో పెట్టుబడి, ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు ఆగమవుతున్నారు. పెట్టిన పెట్టుబడి వచ్చేలా లేదని రైతులు దిగాలు చెందుతున్నారు. ఓ పక్క ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, తెగుళ్లతో దిగుబడి తగ్గినా ధర ఉంటుందని ఆశ పడిన రైతులకు నిరాశే మిగులుతుంది. రైతు సంక్షేమ మే తమ ధ్యేయమని ప్రభుత్వం ఎప్పటిలాగానే రైతులను దగా చేస్తోంది.




## బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఆదర్శప్రాయుడు దామోదం సంజీవయ్య

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

వివరాలు 5లో

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్, ఈఓ బాలిరెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముస్తాబవుతున్నాయి. ఫిబ్రవరి 21వతేదీ నుండి మార్చి 6 తేదీ వరకు వైభవంగా నిర్వహించడానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి అభివృద్ధి కార్యక్రమాలు వేగం పెడుతూ ఏర్పాట్లు చేస్తున్నారు. సిమెంట్ రోడ్లు, చలువ పందిళ్లు, బారిగేట్లు, డివైదర్లు. ప్రహరీ గోడలు, రామసేతు వంతెన, భక్త కన్నప్ప బ్రిడ్జి. శ్రీకాళహస్తి పట్టణం ఏపీ సీడ్స్ నుండి రామసేతు వంతెన వరకు నూతన డివైదర్లు ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేవస్థానంలో రంగులు, ముగ్గులు, తోరణాలు విస్తారంగా ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతి కార్యక్రమాలకు ధూర్జాటి కళా ప్రాంగణం నూతన అంగులతో ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిలి సుమారు పది రాష్ట్రాలలో ముఖ్యమంత్రిలకు, కేంద్ర మంత్రులకు, ఎంపీలకు మాజీ సీఎంలకు, ప్రధాన మంత్రులకు, సినీ హీరోలకు, శివయ్య బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఈఓ టి.బాపిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ మొత్తం అధికారులకు శివయ్య ఆహ్వానపత్రికలు అందిస్తున్నారు. దేవస్థానం గాలి గోపురాల పైభాగాలు నూతన రంగులతో కొత్త శోభను తీసుకొస్తున్నాయి. భక్తులకు కార్ పార్కింగ్ లకు స్వర్ణముఖి నది ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నారు. మహా శివరాత్రి మొదలు మిగతా 2లో





## బార్లుగా మారిన మద్యం దుకాణాలు

**పట్టని అబ్కారీ అధికారులు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిబంధనలు అమలు చేయాల్సిన అబ్కారీ శాఖ అధికారులు చేష్టలుడిగిన స్థితిలో మద్యం దుకాణాలు బారులుగా మారుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో గూడూరు వాకాడు సర్కిల్స్‌లో మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారు. గూడూరు పట్టణం, చిల్లకూరు, రూరల్ మండలాలు గూడూరు సర్కిల్ కాగ కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు వాకాడు సర్కిల్ పరిధిలో పర్యవేక్షణ ఉంటుంది. మద్యం దుకాణాల్లో అమ్మకాలు చేయడం మినహా దుకాణాలకు అనుబంధంగా ఎటువంటి షాపులు నడపకూడదని ప్రభుత్వం కఠినంగా పేర్కొంది. అయితే ప్రభుత్వ ఆదేశాలు మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రమౌతున్నాయి. మద్యం దుకాణాలకు అనుబంధంగా అనధికార పర్మిట్ గదులు, బెల్ట్ దుకాణాలు అయితే లెక్కలు వేయలేనన్నిఉన్నాయి. ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాల వద్ద మామూళ్లు తీసుకోవడం మామూలైనా గొలుసు దుకాణాల నుంచి పెద్ద ఎత్తున మామూళ్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణదారులు తమకు గిట్టుబాటు కావడం లేదని నిన్న మొన్నటి వరకు గొలుసు దుకాణాల నుంచి ముక్కు పిండి రూ.10 అనధికార వసూళ్లకు పాల్పడుతున్నా అబ్కారీ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం మద్యం బ్రాండ్‌లపై రూ.10లు ధర పెంచి దుకాణదారులకు మార్జిన్ 14శాతంకు పెంచినా అనధికార వసూళ్లు మాత్రం తగ్గలేదని దీంతో గొలుసు దుకాణదారులు మందుబాబులపై మరికొంత అదనంగా వసూలు చేస్తూ జేబు గుల్ల చేస్తున్నారు. మద్యం దుకాణదారులు కొన్ని చోట్ల బార్లకు పోటీ పడుతున్నట్లు ఏర్పాట్లు చేసి విక్రయాలు మిగతా 2లో



## చీటీల పేరుతో మోసం..

**పోలీస్ స్టేషన్‌కి క్యూ కడుతున్న బాధితులు**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఒకటికాదు రెండు కాదు ఈ లాంటి చీటీల పేరుతో ఎంతో మందిని మోసం చేస్తున్న ఘరాన మోసగాళ్ళు ఎందరో. తోపుళ్ళు బాగాపాతే చాలు చీట్లు భాగ వేస్తారు. అంతే కాదు సుమా మరో డ్రామా వేస్తారు. అదే డేబుల్ క్యాష్ అంటారు. అంతే జనం ఎగబడి లక్షల చీటీలు కడతారు. జనం డబ్బుతో ఇద్దరినిగుమస్తాలుగా నియమించి దానికి తోడు ఒక అందమైన ఆఫీసు ఏర్పరచుకుంటారు. ఇదంతా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో గాయిత్రి నగర్‌కు చెందిన కొటారి రమేష్. పాత ఫార్ బస్టాండ్ సెంటర్లో ఆఫీసు నిర్వహిస్తూ చిట్టి వ్యాపారం చేసేవాడు. అనంతరం ఇరుగు. పొరుగుతో బాగా పరిచయాలు పెంచుకున్నాడు. మొదట రమేష్ మంచి వ్యక్తిగా కొంతకాలం రాముడు మంచి బాలుడు అన్న రీతిలో నమ్మ బలుకున్నాడు. అంతే జనం ఎగబడి చీటీలు వేసారు. అంతే జనాలకి 6 కోట్లుకు పైగా పంగ నామాలు పెట్టి జంప్. దీంతో ఆ నోట ఈ నోట విన్న రమేష్. భారిన పడి మేస పోయిన వారు వరద బాదితులా పోలీస్ స్టేషన్‌కి పరుగులు వీస్తున్నారు. ఇది సూళ్లూరుపేట పోలీసులకు షరామామూలే. రమేష్ అనే ఈ.కిలాడి సొంత ఊరు దొరవారిసత్రం మండలం, యోకోలు గ్రామం. అయితే ఇతను గతంలో తిరుపతిలో కూడ ఇదే తరహాలో చీటీలు. అప్పులు, అక్కడ ఐపి పెట్టి సూళ్లూరుపేటలో పడ్డాడు. గత కొంత కాలం క్రిష్ణ పట్నం పోర్టు లో ఉద్యోగం ఆయన భార్య అప్పొచి ఉద్యోగా ఉంటూ జీవనం సాగించారు. చాలిచాలని జీతాలతో ఎంత కాలం అనుకున్నాడు. అంతే వేషం మార్చాడు. జనం మేస పోయారు. జనం నెత్తిన టోపి పెట్టి అతను పోలీసులను ఆశ్రయించాడు. చూడాలి మరి ఏం జరుగబోతుందో.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు




(మొదటిపేజీ తరువాయి)

నుండి ఆఖరి రోజు వరకు శివయ్య దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్నారు. మహిళా భక్తులకు జాకెట్టు. కుంకుమ. అన్న ప్రసాదాలు ఉచితంగా అందించాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణం మాడా వీధులలో సుందరీకరణ పనులు విస్తృతంగా చేస్తున్నారు. లైటింగ్. డెకరేషన్. భక్తులకు కనువిందు చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గతంలో ఎన్నడూ జరగనివిధంగా ఈ సంవత్సరం భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం ఏర్పాటు చేసే విధంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.

# ప్రేమికుల రోజు కంటే... దేశభక్తి గొప్పది

**ఘనంగా ఫుల్ బామా అమరవీరులకు ఘన నివాళులు**

**తిరుపతిక, మేజర్‌న్యూస్:** ప్రేమికుల రోజు కంటే... ఫుల్ భామా బ్లాక్ డే సందర్భంగా అక్కడ మృతి చెందిన అమరవీరులకు ఘన నివాళులు సమర్పించడం ఎంతో గొప్పదనం అని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ అధ్యక్షురాలు, రీజినల్ డైరెక్టర్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు చైర్మన్ తహ సున్నీసా బేగం



తెలియజేశారు. ఫుల్ భామా బ్లాక్ డే అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బేరి వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో అమరవీరులకు ఘన నివాళులర్పించి వారి గొప్పతనాన్ని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తహ సున్నీసా బేగం మాట్లాడుతూ ఈరోజు ప్రేమికుల దినోత్సవం అంటే దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండే దేశభక్తిని అలవార్చుకోవాలని సూచించారు. అప్పుడే భారతదేశ గొప్పతనం పిల్లలకు తెలుస్తుందన్నారు. అంతేకాకుండా అమరవీరుల గొప్పతనంతోపాటు గురువులు తల్లిదండ్రుల పెద్దల గొప్పతనాన్ని కూడా విద్యార్థులు విద్యార్థులు తెలుసుకొని నడుచుకోవాలన్నారు. అప్పుడే వారి లక్ష్యసాధనకు మార్గం సులభతరం అవుతుందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా అమరవీరుల గొప్పతనాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ ట్రైనర్స్ నాదముని, చెంచయ్య, జ్యోత్స్న వి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు మురళి సిబ్బంది పాల్గొన్నారు.

# పుంగనూరు కల్యాణ వెంకటరమణ స్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో/ పుంగనూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పుంగనూరులోని కల్యాణ వెంకటరమణ స్వామివారి ఆలయంలో మార్చి 7 నుండి 15వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. మార్చి 6వ తేదీ సాయంత్రం అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు...**07-03-2025 ఉదయం - ధ్వజారోహణం (మధ్యాహ్నం 12.25 నుండి 12.45 గంటల వరకు, మిథున లగ్నంలో), రాత్రి - పెద్దశేషవాహనం, 08-03-2025 ఉదయం - చిన్నశేషవాహనం, రాత్రి - హంస వాహనం, 09-03-2025 ఉదయం - సింహ వాహనం, రాత్రి - ముత్యపుపందిరి వాహనం, 10-03-2025 ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంత వాహనం, 11-03-2025 ఉదయం - మోహినీ ఉత్సవం, రాత్రి - గరుడ వాహనం , 12-03-2025 ఉదయం - సూర్యప్రభ వాహనం, రాత్రి - చంద్రప్రభవాహనం, 13-03-2025 ఉదయం - కల్యాణోత్సవం (ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు), రాత్రి - గజ వాహనం, 14-03-2025 ఉదయం - రథోత్సవం (ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు), రాత్రి - అశ్వ వాహనం, 15-03-2025 ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం (ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంట వరకు), రాత్రి ధ్వజావరోహణం.

బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 8 నుండి 11 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 16న ఉదయం 10 గంటలకు తిరుప్పావడ సేవ, రాత్రి 7.30 గంటలకు శయనోత్సవం జరుగనుంది.

# బార్లుగా మారిన మద్యం దుకాణాలు

(మొదటిపేజీ తరువాయి)

సాగిస్తున్నట్లు బార్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా డాబాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నా ఎక్సైజ్ అధికారులు కార్యాలయం దాటే పని ఉండడం లేదని తెల్సింది. ప్రభుత్వం కోసం దాడులు, కేసులు...అంటే ఆయా గ్రామాల నుంచి అనామకులను మద్యం దుకాణదారులే ఏర్పాటు చేసి ఎక్సైజ్ స్టేషన్‌కు పంపుతుండడంతో కార్యాలయం దాటకుండానే మామూళ్లు కేసులు వచ్చి పడుతున్నట్లు తెలుస్తోంది. కేసులకు కూడ మద్యం దుకాణదారులు కావల్సిన మద్యం సీసాలను ఏర్పాటు చేస్తూ చేదోడువాదోడుగా వ్యవహారం నడుపుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాల్లో అనధికార వసూళ్లు, గొలుసు దుకాణాలపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవల్సి ఉంది.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

**జిల్లా పోలీస్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన తిరుపతి జిల్లా ఎస్పీ. వి.హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో సాధారణమైన ఒక దళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ ఆంధ్రప్రదేశ్ రెండవ, తొలి దళిత ముఖ్యమంత్రిగాను, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులను నిర్వహించారు రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కూడా పనిచేయడం ఈయన ప్రత్యేకత ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా 38 ఏళ్ల చిన్నవయసులోని ముఖ్యమంత్రి అయిన ఘనత దామోదర సంజీవయ్యకే దక్కింది. ఎన్నికల ప్రచార సమయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ కు వస్తుండగా రోడ్డు ప్రమాదం గురి అయ్యారు. ఆ ప్రమాదము నుంచి పూర్తిగా కోలుకోలేక 1972 ఢిల్లీలో గుండెపోటుతో మరణించారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012లో దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరు కూడా మార్చారు. ఇలాంటి మహనీయుల వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు , రవి మనోహర చారి శాంతిభద్రతలు, నాగభూషణం రావు, నేర విభాగం శ్రీనివాస రావు సాయుధ దళం, డీఎస్పీలు, రవీంద్రారెడ్డి, సీఐలు, ఆర్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో జేఈఓ సమీక్ష

**పండుగ తరహాలో ఏర్పాట్లకు శాఖల వారీగా జరుగుతున్న పనులపై రివ్యూ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలను పండుగ వాతావరణం తరహాలో



ఏర్పాట్లు చేయాలని టిటిడి ఈఓ జె.శ్యామల రావు ఆదేశాల మేరకు టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం అధికారులతో తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని జేఈవో ఛాంబర్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5- 15వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జేఈవో సూచించారు. ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలలో ఏప్రిల్ 11వ తేదీన జరుగనున్న సీతారాముల కల్యాణం రాష్ట్ర పండుగ లాంటిదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని కోరారు. స్వామివారి ముత్యాల తలంబ్రాలు తయారీ, పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామి వారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, బ్రహ్మోత్సవాలకు డిప్యూటేషన్ మీద నియమించే అధికారులు, ఉద్యోగులతో పాటు శ్రీవారి సేవకులకు వసతి, ఆహారం ఏర్పాట్లపై ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి, అనుకోకుండా వర్షం వస్తే ఉపశమనం కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండ వేడిమికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేసేందుకు అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాల న్నారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకు ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్ల ఏర్పాటు, పార్కింగ్, ట్రాఫిక్, ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుత్ అలంకరణలు, అన్నప్రసాదాలు, ముత్యాల తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకుని పారిశుధ్యం ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అవసరమైన మందులు, అంబులెన్సులు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని సూచించారు. త్వరలో కడప జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలను భక్తులు తిలకించేలా ఎస్వీబీసీ హెచ్డీ క్వాలిటీతో నాణ్యమైన ప్రసారాలు చేయాలని, ప్రముఖమైన రోజులలో ప్రత్యక్ష ప్రసారాలు అందించాలన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ సేకరించి సౌకర్యాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అధికారులు ముందస్తుగా తమ శాఖలలో జరుగుతున్న పనులను సమీక్షించుకుని చెక్ లిస్ట్ ప్రకారం చివరి భక్తుడి వరకు సౌకర్యాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు, కల్యాణ వేదిక వద్ద ప్రోటోకాల్ ప్రకారం చెక్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీవో గోవింద రాజన్, అన్నప్రసాద ప్రత్యేక అధికారి జి ఎల్ ఎన్ శాస్త్రి, టౌన్ ప్లానింగ్ నిపుణులు రాముడు పాల్గొనగా వర్చువల్ గుణ భూషణ్ రెడ్డి, నటేశ్ బాబు ఇతర అధికారులు హాజరయ్యారు

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,ఏరూరు గ్రామంలో కి"శే సతుకుమాటి అఖిల్ రెడ్డి జ్ఞాపకార్ధంగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను సతుకుమాటి ప్రగతి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఫిబ్రవరి నెల 14 వ తేదీన అఖిల్ రెడ్డి పుట్టినరోజు కావడంతో ఉచిత మినరల్ ప్లాంట్‌తో పాటు, చిల్లకూరులోని అనాథ ఆశ్రమంలో సుమారు 50పిల్లలకు భోజనాలు, వివిధ రకాల సబ్బులను సతుకుమాటి సుధీర్ రెడ్డి అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సతుకుమాటి సుధీర్ రెడ్డితో పాటు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



## గీత కార్మికులకు దుకాణాలు కేటాయించడం హర్షణీయం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయించి అమల పరిచిన కూటమి ప్రభుత్వానికి గౌడ సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం గూడూరులో 28 గౌడ కుటుంబీకులతో కలిసి ఏర్పాటు చేసుకున్న మద్యం షాపును స్థానిక దూడల కాలవ వద్ద ఆర్భాటంగా గౌడ సంఘీయుల సమక్షంలో ప్రారంభించారు. తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఎప్పుడు బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని ఆ క్రమంలో కూటమి ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్ కల్పించి కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుసినేని రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కేతే నారాయణ స్వామిగ్ గౌడ్, లీగల్ అడ్వైజర్ ఉదయగిరి మోహన్ గౌడ్, నాయకులు తిరకాల పురుషోత్తం గౌడ్, శ్రీ బాలాజీ తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, తాళమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్, గౌడ పెద్దలు చొప్పనాటి శ్రీనివాసులు గౌడ్, శ్రీరాములు గౌడ్, రావుల అంకయ్య గౌడ్, తదితరులున్నారు.



## మాజీ ఎమ్మెల్యే యల్లసిరి వర్ధంతి వేడుకలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** దివంగత నేత, రాపూరు మాజీ ఎమ్మెల్యే,నెల్లూరు మాజీ జడ్పీ చైర్మన్ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి (వైఎస్ఆర్) తృతీయ వర్ధంతిని చెన్నూరు గ్రామంలోని ఆటోయూనియన్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు బజార్ సెంటర్ వద్ద దివంగత యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యల్ల సిరి శ్రీనివాసులు రెడ్డి (చిన్న వై.ఎస్.ఆర్), ఎస్.ఎస్. రెడ్డి, హరి, శివ కుమార్ ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు గోవిందు శంకరయ్య, ఆటో యూనియన్ నాయకులు దార బాబు, ప్రసాద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రీ సర్వేలో 525 అర్జీలను పరిష్కరించాం

**వాకాడు, మేజర్‌న్యూస్:** డివిజన్ స్థాయిలో జరిగిన రెవిన్యూ సదస్సులలో 801 రీ సర్వే కోసం అర్జీలు వచ్చాయని, ఇప్పటికీ 525 రీ సర్వే అర్జీలను పరిష్కరించామని గూడూరు డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డివి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం వాకాడు మండలం గంగనపాలెంలో జరుగుతున్న రీసర్వే పనులను ఆయన పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడతలో పైలట్ ప్రాజెక్టు కింద వాకాడు మండలం గంగనపాలెంలో రీ సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. వాకాడు మండలంలో రెండు గ్రామాలలో రీ సర్వే పనులు చేపడతామన్నారు,వాకాడు మండలంలోని ఇప్పుడు వరకు జరిగిన రిసర్వేలో 59 సమస్యలకు గాను 55 రీసర్వే అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఆయన వెంట వాకాడు మండల సర్వేయర్ శకుంతల సిబ్బంది ఉన్నారు.



## పేదలకు మంచి ఆరోగ్యం అవగాహనే లక్ష్యం

**గూడూరు, మేజర్‌న్యూస్:** అంగ్‌వాడి కార్యకర్తలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం ద్వార గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వరమని సిడిపిఓ మోహబూబి పేర్కన్నారు. శుక్రవారం జెడ్పి బాలుర(చిల్లకూరు), జడ్పీ బాలికల (గూడూరు) ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చిల్లకూరులో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ షేక్ మెహబూబి మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు మంచి పోషక విలువలు కలిగించే ఆహార పదార్థాలను అందజేయడంతో పాటు వారిలో అవగాహన పెంపొందించాలని ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి సిబ్బంది బాలింతలో, గర్భవతులకు అవగాహన పెంపొందించడంతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా పోషక విలువలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేణుక, శివజ్యోతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపీపీ

### వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారానికి సమన్వయంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయాల సముదాయంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. శాఖల వారిగా సమీక్ష సందర్భంగా వాడి వేడిగా చర్చ సాగింది. గ్రామాల్లో నెలకున్న, ఎదుర్కొంటున్న ఆయా సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి పని చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు బివి రమణయ్య, రాయపు సుబ్బమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఏపిఎం గున్నయ్య, హౌసింగ్ ఏఈ సుధీర్, ఏపీఓ చెన్నయ్య, ఎంఈఓ బివి కృష్ణయ్య, అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.






## అమరులైన సైనికులకు ఘనంగా నివాళులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పుల్వామా ఘటనలో అమరులైన సైనికులకు ఘన నివాళులర్పించిన భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం గూడూరు పట్టణంలో స్థానిక జడ్పీ బాలు హైస్కూల్లో పుల్వామా ఘటనలో అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామాలో భారత సైనికులను పాకిస్థాన్ తీవ్రవాద సంస్థ ఆత్మహుతి బాంబు దాడి వలన భారత సైనికులు 40 మంది చనిపోవడం జరిగిందన్నారు. అమరులైన సైనికులు త్యాగం వృధా కాదని వాళ్ళ ఆశయం ఆగిపోదని ఆయన అన్నారు ప్రతి విద్యార్థి యువత వాళ్ల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని భారత దేశం కోసం ప్రాణాలను ఇచ్చిన సైనికులను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర హైస్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ దామోదర్, మరియు బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్ మరియు బీజేవైఎం ఉపాధ్యక్షులు కార్తీక్, ప్రణయ్ నవీన్ కిరణ్ ప్రదీప్ అరవింద్ తదితరులు విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

### 27 మంది విద్యార్థులకు పూతలపట్టు ఎమ్మెల్యేచే కంటి అద్దాలు పంపిణీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం జడ్పీ హైస్కూల్‌లో ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 400 మంది పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు చేయగా 27 మంది పిల్లలకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత అద్దాలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్పిత డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్, డిస్టిక్ బ్లైండ్నెస్ కంట్రోల్స్ సొసైటీ చిత్తూరు, మండల కన్వీనర్ గిరినాయుడు, కాణిపాకం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఏ స్వాతి సింధూర, డాక్టర్ టి.రాజేశ్వరి, ఆప్తాలమిక్ ఆఫీసర్ శ్రీ హరిప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి వి.శివయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ వేదవతి హెల్త్ సూపర్వైజర్లు నాగ రత్నమ్మ, మనోహర్ ఎఎన్ఎమ్స్ నిర్మల, ఏ నాగమణి ఆశాలు తేజోవతి, విజయశాంతి వల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పుల్వామా వీరులకు ఎన్‌బీకేఆర్ ఎన్‌సీసీ క్యాడెట్లు నివాళులు

**కోట, మేజర్‌న్యూస్:** 2019 ఫిబ్రవరి 14న జమ్మూ అండ్ కాశ్మీర్ లోని పుల్వామా దగ్గర పాకిస్తాన్ ఆత్మహుతి దాడిలో అమరులైన 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లకు కోట మండలం విద్యానగర్ ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆర్మీ మరియు నేవీ ఎన్సిసి క్యాడేట్లు శుక్రవారం నివాళులు అర్పించారు. వారి త్యాగాలు మరువలేనివని వారికి దేశం అన్నివేళలా రుణపడి ఉంటుందని కొనియాడారు. వారి వీరమరణాన్ని స్మరించుకుంటూ విద్యానగర్ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు ఎప్పుడు మన మదిలో నిలుస్తారని వాళ్ళని గౌరవించుకోవాల్సిన, స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై అందరిపైనా ఉందని అన్నారు. ఇలాంటి పిరికి చర్యలతో భారతీయులను మరియు భారతీయ సైన్యాన్ని భయపట్టలేరని చెప్పారు. అనంతరం ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆర్మీ మరియు నేవీ ఎన్సీసీ క్రెడిట్ లు, విద్యానగర్ వీధులలో సంఘీభావ ర్యాలీ నిర్వహించి ప్రాణత్యాగం చేసిన అమరాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి, ఎన్సిసి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ జి మాధవయ్య, సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి మల్లి కార్జునరెడ్డి, కే.శోభారాణి, ఎన్‌సీసీ క్యాడేట్లు పాల్గొన్నారు.





## భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

### : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** డి కె టి, ప్రభుత్వ, వెబ్ ల్యాండ్, దేవాదాయ,కోర్టులో ఉన్న భూములకు సంబంధించి సెటిల్మెంటు రిజిస్టర్లు మూడు వారాలలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి,డి ఆర్ ఓ.మోహన్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీలతో కలసి డిఐఓలు, సర్వే అఫ్ ఇన్స్పెక్టర్స్, ఆర్ఎస్డిటిలు, మండల సర్వే యర్ల, గ్రామ సర్వేయర్ల, విఆర్ఓ లతో రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డి కె టి, ప్రభుత్వ, వెబ్ ల్యాండ్, దేవాదాయ,కోర్టులో ఉన్న భూములకు సంబంధించి సెటిల్మెంటు రిజిస్టర్లు లోఏదైనా కరెక్షన్స్ ఉంటే మూడు వారాల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడెక్కడ రీ సర్వేకి సంబంధించి పెండింగ్ ఉండేది తెలుసుకోవలన్నారు. గ్రామాలలో సర్వే నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్ లో ఉన్న తహశీల్దార్లు కు వెంటనే తెలియజేయాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 మండలాల్లో ప్రతి మండల పరిధిలో ఒకొక్క గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిహస్తారని, అందులో ఇప్పటి వరకు 13 గ్రామాల్లో ఎఫ్ పిఓ యల్ ఆర్ పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం రీ సర్వే సందర్భంగా ప్రభుత్వ భూములు గ్రామాల వారిగా హద్దులు గుర్తించడం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సెటిల్మెంటు రిజిస్టర్లు పూర్తి చేయాలని తెలిపారు.ముందుగా డికెటి, ప్రభుత్వ,వెబ్ ల్యాండ్, దేవాదాయ, కోర్టు కేసులు లకు సంబంధించి భూములు ఏ సర్వే నెంబర్లు ఉన్నాయని పరిశీలించుకోవలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు.ఇప్పటి నుండి ప్రతిరోజు ఉదయం 8 గంటలకు మండల సర్వేయర్ల,ఆర్ఎస్డిటిలు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో జూమ్ యాప్ ద్వారా రీ సర్వే పై సమీక్షిస్తారన్నారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సర్వేయర్ ఏ.గణేష్,గుణశేఖర్, డి ఐ ఓ లు, ఇన్స్పెక్టర్స్ అఫ్ సర్వేయర్ల,ఆర్ఎస్ డిటిలు, గ్రామ సర్వేయర్ల తదితరులు పాల్గొన్నారు.



## ఆ నలుగురి రాక కీలక పాత్ర జడ్పీటీసీల ప్రవేశంతో పెరిగిన బలం

**– టీడీపీలో చేరి నేటికి ఏడాది**
**– బొజ్జల గెలుపు మెజారిటీలో ప్రముఖ భూమిక**



**శ్రీ కాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎప్పుడూ లేని క్లిష్ట పరిస్థితులు ప్రతిపక్ష పార్టీలు పుంజుకోకుండా కక్ష సాధింపు చర్యలు వ్యక్తిగత విషయాల్లోకి అడుగులు దారి తప్పించడానికి తప్పుడు కేసులు ఇలా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని గడ్డు పరిస్థితులు గత ప్రభుత్వంలో నెలకొన్నాయనే చెప్పవచ్చు. ఈ స్థితిలో సొంత పార్టీలో కూడా నచ్చని ఈ పరిణామాలు కనుమరుగైన హుందాతనంతో విసుగు చెందారా నలుగురు. సరిగ్గా ఎన్నికలకు రెండుమూడు నెలల ముందు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చారు. అప్పుడే సొంత పార్టీ నుంచి ఒత్తిడి, హెచ్చరికలు జారీ అయ్యాయి. అవన్నీ లెక్కచేయక అభివృద్ధి, హుందా రాజకీయాలే ముఖ్యమని భావించి బొజ్జల వారసత్వాన్ని బలపరచడమే లక్ష్యంగా బయటకొచ్చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ నలుగురు పసుపు కండువా కప్పుకున్నారు. వారే శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలకు చెందిన జడ్పీటీసీ సభ్యులు కాపీరెడ్డి సుబ్బారెడ్డి, పి.అర్చనాదేవి, తిరుమలయ్య, తొట్టంబేడు మాజీ జడ్పీటీసీ పన్నీరుకాల్వ వెంకటాచలం. టీడీపీ తీర్థం పుచ్చుకున్ననాటి నుంచే వారి వారి మండలాల్లో ఎత్తులకు పైఎత్తులు వేసి కూటమి అభ్యర్థి బొజ్జల గెలుపు కోసం చాపకింద నీరులా పనిచేశారు. పాత పార్టీలోని తమ అనుచర గణాన్ని, సహకరులను కూడా తమ వైపునకు తిప్పుకుని బయటకు కనిపించని శక్తులై పనిచేస్తూ వచ్చారు. ఈ సమయంలో రావాల్సిన ఎన్నికలు రావడంతో బరిలోకి దూకేశారు. బహిరంగ ప్రచారాల్లో దూసుకెళ్లారు. అనుభవాన్ని ఉపయోగించి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారని చెప్పవచ్చు. తొట్టంబేడు జడ్పిటిసి పి అర్చన దేవి స్వగ్రామమైన రేణిగుంట మండలం గాజులు మండ్యంలో తమ సామాజిక వర్గాన్ని మార్చడంలో కూడా కీలక పాత్ర పోషించారు పాత పార్టీ వారినే కాక కొత్త పార్టీలోని వారితో కలిసి మెలిసి పనిచేసి ప్రముఖ భూమిక పోషించి బొజ్జల గెలుపు, నియోజకవర్గ చరిత్రలో 43 వేల పై చిలుకు మెజారిటీతో తమ ఆశయం గెలిచిందని టిడిపికి కంచుకోట అయిన శ్రీకాళహస్తిలో తిరిగి టిడిపి జెండా ఎగరవేసామని సంబరపడిపోయిన ఆ నలుగురు టీడీపీ ప్రవేశం చేసి నేటికి ఏడాది అయిన సందర్భంగా గత అనుభూతులను గుర్తుకు తెస్తూ టిడిపి శ్రేణులు పలువురు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

### – ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం పీవీకేఎన్ డిగ్రీ కాలేజ్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్లు నిర్లక్ష్యానికి గురై కనీసం గుంతలు పూడ్చలేని దుస్థితిలో ఉన్న రహదారులన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కొత్త రూపు సంతరించుకుంటున్నాయని, ఇందులో భాగం గానే అత్యంత కీలకమైన ఫారెస్ట్ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు జోరుగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తేదేపా నాయకులు చంద్రప్రకాష్, కోదండ యాదవ్, బిసి నాయకులు శ్రీధర్ యాదవ్, కార్పొరేటర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## శివయ్య పండుగకు తెలంగాణ సీఎం రెవంత్, హీరో చిరంజీవికి ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రేవంత్ రెడ్డి నివాసములో మహాశివ రాత్రి ఆహ్వాన పత్రికను ఇచ్చి అధికారిక ఆహ్వానం పలికారు.

**మెగాస్టార్ చిరంజీవికి ఆహ్వానం:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా హైదరాబాద్‌లో కేంద్ర మాజీ మంత్రి సినీ హీరో మెగాస్టార్ చిరంజీవిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు. గుడిమల్ల%శీ% బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది.





## దామోదరం సంజీవయ్యకు మేయర్ ఘన నివాళి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య జయంతి పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, సీఎంఎం నాగేంద్ర, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిలో మరిన్ని వసతులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు వంద పడకల ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసరముందని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో ఆసుపత్రి కమిటీ సిబ్బందితో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రోగులు వారి సహాయకులకు ప్రస్తుతం ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలతో పాటు వసతులను కల్పించాల్సి ఉందని ఇంకా అవసరమైన ఏర్పాట్లు ఏవేవి ఉన్నాయని ఆయన వివరాలు తీసుకున్నారు. ఆక్సిజన్ పైపులైను, లిఫ్ట్ ఏర్పాటు,10 స్ట్రక్చర్లు, బ్యాక్ రెస్ట్ బెడ్లు, రోగుల సహాయకుల కొరకు బెంచీల ఏర్పాటు, దోమల బెడద లేకుండా కిటికీలకు మెష్ లు, 34 పరుపులతో పాటు కంప్యూటర్, ప్రింటర్ల అవసరమున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఇక అదే విధంగా ఆసుపత్రి ఆవరణలో తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతమున్న నిధులతో రోగులకు మొదటి ప్రాధాన్యత అవసరాలు ఉన్న వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మిగిలిన సౌకర్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసుకుందామని దాంతోపాటు స్థానికంగా దాతల సహకారంతోనూ కొన్నింటిని పూర్తి చేసుకుందామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతా రాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జంగమయ్య ఉత్సవాలకు రావాలని
## టిటిడి చైర్మన్, సినీ హీరో నితిన్‌కు ఎమ్మెల్యే పిలుపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుక్రవారం అందజేయడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను ప్రముఖ సినీ హీరో నితిన్ కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి మహొూత్సవాలకు రావాలని కోరారు.





# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన ఆదర్శప్రాయుడు దామోదరం సంజీవయ్య








**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**
**- దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడిన ఆదర్శప్రాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని, వారి సేవలు చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ , సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి సత్యవేడు శాసన సభ్యులుతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. యాభై సంవత్సరాల లోపు ఉన్నపుడే పలు కీలక ఉన్నత పదవులు అలంకరించారు అని అన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొదించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయని చెప్పారు. చిన్న వయసులోనే పేద ప్రజల జీవితాలపై అవగాహన కలిగి వారి ఉన్నతికి కృషి చేశారని తెలిపారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ రంగంలోనే కాకుండా, సామాజిక సంస్కరణలు, సాంస్కృతిక రచన రంగంలో మంచి ప్రతిభ పాటవాలు కలిగినవారని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి సమ పాళ్లలో అమలు కావాలని ఆ కాలంలోనే ఆయన నమ్మేవారని, అందుకే వారు చేపట్టిన మంత్రిత్వ శాఖలలో పరిశ్రమలు, కార్మిక రంగ అభివృద్ధికి కృషి చేశారు అని కొనియాడారు. మంచి విజన్ కలిగిన గొప్ప నాయకుడు ఆదర్షనీయుడు అని పేర్కొన్నారు. సత్యవేడు శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగిన మహా నాయకుడు అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలు కలిగిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని అందరికి ఆదర్శప్రాయులని కొనియాడారు. జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులు ఆదర్షనీయులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డివిఎంసి సభ్యులు, సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**- కలెక్టర్ సుమిత్ కుమార్**
**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధికలో అందజేసిన సమస్యల పరిష్కారం తో గిరిజనులలో ఆనందం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలం,దిగువ పల్లి పంచాయతీ, ఆర్ ఆర్ ఎస్టీ కాలనికి చెందిన 20 మందికి గిరిజనులకు భూ పట్టాలు పంపిణీ చేసి యానాదుల ను రైతులగా మార్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి గిరిజనులు అన్ని రకాలుగా ఆర్థకంగా అబివృద్ది చెందడానికి అనేక సంక్షేమ అబివృద్ది కార్యక్రమాల ను రాష్ట్ర ప్రభుత్వము గిరిజనుల కు అములుచేస్తుంది. గత 20 సంవత్సరాల క్రితం (2006 సంవత్సరంలో) అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమం ద్వారా చౌడేపల్లి మండలం, దిగు పల్లి పంచాయతీ పరిధిలో 22 ఎకరాలను ఆర్ఆర్ ఎస్టి కాలనీకి చెందిన 20 మంది యానాదుల కు భూ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. భూ పట్టాల పొందిన గిరిజనులు ఆనందం తో ఉపొంగిపోయారు. కానీ సుమారు 20 సంవత్సరాలు అవుతున్న కి భూమి చూపించకపోగా ఆ భూమిని అగ్రకులస్థులు ఆక్రమించుకోవడంతో వారు ఏం చేయలేని పరిస్థితిలోఉండి పోయారు. మాకు భూమి సరిహద్దు లు చూపక పోవడంతో అగ్రకూలస్థులు అక్రమించుకున్నారని పట్టాలకు సంబంధించిన వారికి భూమిని చూపించాలని తహశీల్దార్ కి అనేకమార్లు అర్జీలు ద్వారా విన్నవించుకోవడం జరిగిన తహశీల్దార్లు వస్తున్న వెళుతున్నారు కానీ మా గోడు ఎవరు పట్టించుకోలేదు. పట్టాలకు సంబంధించి హద్దులు చూపించకపోవడంతో నిరాశ తో ఉన్నామేము జిల్లా జాయింట్ కలెక్టర్ వద్దకు వెళ్ళితే మాకు న్యాయం జరుగుతుందని తెలుసుకొని ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కర వేదికలో భూ సమస్య అర్జీని జాయింట్ కలెక్టర్ కి విన్నవించుకోగా మా సమస్య ను విన్న జెసి వెంటనే స్పందించి మీ సమస్యను వారం రోజులలో పరిష్కరం చేస్తానని మాటఇవ్వడం జరిగింది, జెసి మేడం చెప్పిన మాట ప్రకారంగా నాలుగు రోజులలో జెసి ఆర్ ఆర్ ఎస్టీ కాలనీకి వచ్చి భూములను పరిశీలించిన వెంటనే చౌడేపల్లి సదుం, సోమల, పుంగనూరు మండలాల నుంచి మండల సర్వేయర్లు పిలిపించి ప్రభుత్వం పంపిణీ చేసిన 22 ఎకరాల భూమిని సర్వేచేయించి భూ పంపిణీ ద్వారా భూపట్టలు పొందిన 20 మంది యానాదుల సంబంధించి వారికి సంబంధించిన భూమికి సరిహద్దులను గుర్తించి ఇవ్వడంతో యానాదుల ముఖాల్లో ఆనందం కలిగింది. సుమారు 20 సంవత్సరాలుగా పరిష్కారం కానీ మా భూ సమస్యలు జాయింట్ కలెక్టర్ స్వయంగా వచ్చి దగ్గర ఉండి భూసర్వే చేసి హద్దులు చూపించడం మాకు చాలా సంతోషంగా ఉందని యానాది ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఒకే చోట 22 ఎకరాలు భూమిని 20 మంది గిరిజనులకు అందజేసిన భూమిని సాగుచేసుకొనుటకు నీటి సౌకర్యం లేదని,మా పై దయవుంచి ప్రభుత్వ ద్వారా బోర్లు వేయించి నీటి సౌకర్యం కల్పించిన చో మేము వ్యవసాయం చేసుకొని ఆనందంతో జీవించగలమని మాపై దయవుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం ద్వారా బోర్లు వేయించి మా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మేము కోరుకుంటున్నాము. చౌడేపల్లి మండలం దిగుపల్లి పంచాయతీలోని నెట్టి గుంట ఎస్టీ కాలనీ నరసాపురం ఎస్టీ కాలనీలలో గంగాధర్ నెల్లూరు మండలం నెల్లికాయ గుట్ట ఎస్టీ కాలనీలో విద్యుత్, త్రాగునీరు, చిత్తూరు రూరల్ మండలం, జరిమడుగు ఎస్టీ కాలని లో బోరు వేసి సంవత్సరము అయిందని త్రాగునీరు లేక సమస్యలను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సమస్యల అర్జీలు అందజేయడంతో వెంటనే సమస్యలు పరిష్కారం కావడంతో పై ఎస్టీ కాలానికి చెందినా గిరిజన ప్రజలు ఆనందం వ్యక్త పరిచారు.ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేక వారు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ చూచి వెంటనే విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖ ఆదేశాలు ఇవ్వడంతో నెట్టికుంట ఎస్టీ కాలనీలో విద్యుత్తు త్రాగునీరు ఇవ్వడం ఇవ్వడం జరిగింది గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వము భూ పంపిణీ ద్వారా మా యానాదుల కు అందజేసిన భూమి ఎక్కడ ఉందో తెలియక మండల తహశీల్దార్ చుట్టూ తిరిగి విచిగిపోయిన సమయం లో మా పాలిట దేవత గా జెసి వచ్చి మాకు సంబంధించిన భూమిని హద్దులు గుర్తించి ఇవ్వడంతో చాలా సంతోషంగా ఉందని వై. శ్రీరాములు ఆనందం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వము భూ పంపిణీ ద్వారా మా యానాదుల కు భూ పట్టాలు ఇచ్చారని సంతోషించాము కానీ అసంతోషం మాకు కాలగానే మిగిలిపోయింది, 20 సంవత్సరాలుగా మండల తహశీల్దార్ చుట్టూ తిరిగి విచిగిపోయి ఆశ వదులుకున్న సమయం లో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వద్దకు వెళ్ళితే మాకు న్యాయం జరుగుతుందన్న చిన్న ఆశ తో చిత్తూరు కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కర వేదికలో జెసి మేడం కి మా సమస్య చెప్పుకోగా మా సమస్యను విన్న జెసి మేడం మా కాలనీకి వచ్చి పరిశీలించి వారం రోజులలో 22 ఎకరాల భూమిని పరిశీలించి సర్వేచేయించి హద్దులు చూపించడంతో 20 సంవత్సరాల మా చిరకాల కోరిక నెరవేరిందని సరసమ్మ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జెసి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. నాకు భూ పట్టా తో భూమి కి సంబంధించి హద్దులు చూపించడం తో నేను భూ యజమాని అయ్యానని గర్వాంగా ఉందని వై.గంగులమ్మ ఆనందం వ్యక్తం చేశారు. జెసి మేడం లేక చర్యలు తీసుకోకపోతే మేము ఎప్పటికి కూలీగా మిగిలిపోయేవారుము, జాయింట్ కలెక్టర్ స్వయంగా గంగాధర్ నెల్లూరు,చౌడేపల్లి, మండలాలలో పర్యటించి చౌడేపల్లి మండలం దిగుపల్లి పంచాయతీలోని నెట్టి గుంట ఎస్టీ కాలనీ, నరసాపురం ఎస్టీ కాలనీలో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేక పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ చూచి వెంటనే విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖ ఆదేశాలు ఇవ్వడంతో నెట్టికుంట ఎస్టీ కాలనీలో విద్యుత్తు తాగునీరు ఇవ్వడం ఇవ్వడం జరిగింది.



# సంజీవయ్య జీవిత ప్రస్థానం సమాజానికి స్ఫూర్తిదాయకం

**- తిరుపతిలో దామోదరంకు ఘన నివాళులు అర్పించిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. తిరుపతి దళిత సంఘాల ప్రతినిధులు , దామోదరం సంజీవయ్య పార్కు అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని శిల్పారామం వద్ద సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. అర్బన్ హాట్ .., దామోదరం సంజీవయ్య పార్కు వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు దళిత సంఘాల నేతలు, దామోదరం సంజీవయ్య పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మాజీ సీఎం స్వర్గీయ దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో దామోదరం సంజీవయ్య పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు చింతమాకుల రెడ్డప్ప, కలకట్ట రాధాకృష్ణ, పున్నాక సురేష్, పవన్ కుమార్, మహిళా నాయకురాలు శోభారాణి , కాణిపాకం రాజేష్, అంబేద్కర్ భవన్ మెంబర్ మురళి, ఇంద్ర ముని, ధన శేఖర్, చిత్తూరు మంజునాథ్ , పల్లి చిరంజీవి, కాణిపాకం రామ్మూర్తి, వెంకటరత్నం, సోషల్ వెల్ఫేర్ డిడి విక్రమ్,పరమశివం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర మండల బీజేపీ అధ్యక్షులుగా లితీష్ కుమార్ నియామకం



**చిత్తూర అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఉత్తర మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మురకంబట్టుకు చెందిన జే లితీష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక జిల్లా బిజెపి కార్యాలయంలో చిత్తూరు ఉత్తర మండల కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు వ్యవహరించారు. ఈ క్రమంలో లితీష్ కుమార్ తో పాటు చిత్తూరు ఉత్తర మండల ప్రధాన కార్యదర్శులుగా గోకుల్ యాదవ్, విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జ్యోతిబాబు, పూర్ణచంద్ర, సుహాసిని, జయచంద్ర, సుభాషిని, ఆదికేశవులు ఎన్నికయ్యారు. అదే విధంగా కార్యదర్శులుగా సతీష్, ఉషారాణి, మోహన్, రష్యేంద్రముని, విజయ, జ్యోతిప్రసాద్, కోశాధికారిగా వెంకటేష్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కొల్లా చిట్టిబాబు మాట్లాడుతూ ... జాతీయ, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన బిజెపి సదస్యత అభియాన్ కార్యక్రమం పూర్తయిన తర్వాత క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు జగదీశ్వరనాయుడు సూచనల మేరకు నేడు చిత్తూరు ఉత్తర మండల కమిటీ ఎంపిక ప్రక్రియ సమావేశం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు తమ మండల పరిధిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఎన్నికైన నూతన కార్యవర్గ ప్రతినిధులు, తదితరులు బిజెపి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్వరనాయుడు, అట్లూరి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారులు కట్టమంచి రవికుమార్, అబ్దుల్ రహమాన్, సంతపేట మండల బిజెపి అధ్యక్షులు యంజి రామభద్ర, బిజెపి సీనియర్ మణినాయుడు, మురకంబట్టు నాయకులు చిన్ని, మండల సీనియర్ నాయకులు బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఈనెల 19వ తేదీ పట్టణంలో నిర్వహించే ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకులకు సంబంధించి స్థానిక శిశు మందిర్ పాఠశాలలో జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ పాల్గొని మార్గనిర్దేశం చేశారు. అనంతరం విశ్వా హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ నాయకులూ, కార్యకర్తలు గోడ పత్రికని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ ప్రఖండ సంయోజక్ శశాంక్ కుమార్, కార్యకర్తలు సతీష్, సురేష్, సుబ్రహ్మణ్యం, హేమంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో మృతి చెందిన అమర వీరులకు జోహర్లు



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని వరిగ పల్లె,పెరుమాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాలలో 2019 ఫిబ్రవరి 14తేదిన పుల్వామా దాడిలో 40మంది భారతవీర సైనికులకు పి.ఆర్.టి.యు. సంఘ నాయకులు అశ్రు నివాళులు అర్పించినారు. భారత సైనికులు దైర్య ,సాహసలతో,ప్రాణాలు సైతం లెక్క చేయక,భారతీయులకోసం రాత్రి,పగలు, సేనలు అందిస్తున్నారు కావున మనం రోజు ప్రశాంతంగా, గుండెలపై చేతులు పెట్టుకొని నిద్రపోతున్నాం అని పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి అన్నారు.యాదమరి చెందిన జిల్లామహిళ వైస్ ప్రెసిడెంట్ హిమబిందు,మండల మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంచన, గుడుపల్లె పి.ఆర్.టి.యు మహిళ కార్యకార్త హేమాలత, ఆఖిలండేశ్వరి, పాఠశాల విద్యార్థులతో కలసి దాడిలో మృతిచెందిన 40 మంది వీర సైనికులకు క్యాండిల్స్ వెలుగించి ,ఘన నివాళులు అర్పించినారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరామ పురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ సుమలత అధ్యక్షతన అపోలో ఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు యం, జగదీష్, శివ శంకర్ రెడ్డి గురువారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రాత, మౌలిక పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 95 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కంపెనీ తో ఒప్పందం జరిగిందన్నారు. ఉద్యోగుల కు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బోధన సిబ్బంది అభినందించారు. ప్రాంగణ నియమకాలలో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలందించిన మహానేత దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి. భారత రాజకీయాల్లో సామాజిక న్యాయాన్ని నిలబెట్టిన నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. సంజీవయ్య తన జీవితాంతం సామాన్య ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయానికి ఆయన అంకితభావం భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును పొందాయి. భవిష్యత్ తరాలకు, దేశ యువతకు ఆయన సాధించిన విజయాలు ఒక స్ఫూర్తి. ఈ సందర్భంగా, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమానతా సిద్ధాంతాలను, తాడిత పీడిత వర్గాల ఐక్యతను ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాను.

## పాఠశాలలు తనిఖీ చేసినఆర్ డిఓ భవాని



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్‌డిఓ భవాని శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పాఠశాలల్లోని మౌలిక వసతులు, మధ్యాహ్నభోజనం,రికార్డులను తనఖి, చేశారు. పాఠశాలల్లో, అంగన్వాడీలలో, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు గురించి ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసిడిఎస్ రాజేశ్వరి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్ పురం మండల కాంప్లెక్స్‌కు తీరిన నీటి సమస్య



**ఎస్‌ఆర్ పురం, మేజర్‌న్యూస్:** దశాబ్దాలుగా మండల కాంప్లెక్స్ ను పార్టీ పీడిస్తున్న నీటి సమస్య నేటితో తీరిపోయింది. శుక్రవారం ఎస్‌ఆర్ పురం మండల కాంప్లెక్స్ పరిధిలో తాగునీటి కోసం బోర్ వేశారు ఈ బోర్లు నీరు సమృద్ధిగా రావడంతో మండల కాంప్లెక్స్ లో తాగునీటి సమస్య పరిష్కారమైందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై, ఎంపీడీవో మోహన్ మురళి పూజ చేసి డ్రిల్లింగ్ ప్రారంభించారు. ప్రారంభించిన కొద్దిసేపటికి నీరు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# హౌసింగ్ కుంభ కోణాలపై విచారణ

**- బియ్యపు ఏలుబడిలో అక్రమాలు**
**- శ్రీకాళహస్తి హౌసింగ్ అధికారుల్లో గుబులు**



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం హాయంలో ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై అధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం విచారణకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు, వారి సిబ్బంది హాజరయ్యారు. గ్రామంలో టిడిపి నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి గ్రామస్తులతో కలసి లబ్ధిదారులైన వారి ఇళ్లకు వెళ్లి విచారించగా చాలావరకు పాత ఇళ్లకే బిల్లులు పెట్టి నిధులు స్వాహా చేసినట్టు, ఇళ్లు లేని ఇండ్లకు వేరే వాళ్ళ ఇండ్లు జియో ట్యాగ్ చేసి ఆ నిధులు కూడా గ్రామ వైసీపీ నాయకులు స్వాహా చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు. విచారణ బృందం వివరణ మొత్తం తీసుకుని పిడికి తెలుపుతామని వెళ్లారు. గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రోద్భలంతో అధికారులు అవతవకలకు పాల్పడినట్లు లబ్ధిదారులు తెలుపడంతో అధికారులు ఆ దిశగా విచారణ సాగిస్తున్నారు. ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై విచారణకు అధికారులు రావడంతో గత ప్రభుత్వం హయాంలో అవకతవకలకు పాల్పడిన అధికారుల్లో వణుకు మొదలైంది. హౌసింగ్‌లో నిధులు స్వాహా చేసిన నాయకులపై అందుకు సహకరించిన అధికారులపై కలెక్టర్, పిడీ తగు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు లబ్ధిదారులు అందరు విచారణకు వచ్చిన అధికారులకు విన్నవించుకున్నారు. మరి అధికారులు గత ప్రభుత్వ హాయంలో జరిగిన హౌసింగ్ అవుతవుకులపై ఏ మేరకు వాస్తవాలను ప్రజల ముందు పెడతారో వేచి చూడాల్సి ఉంది.

## రోడ్డు బాగుచేయాలని నిరసన



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** బిటి రోడ్డు బాగుచేయాలంటూ మండలంలోని పునబాక గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నిరసనతెలిపారు. వివరాల్లోకి వెళితే నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారికి అనుకోని ఉన్న చెంబేడు - శిరసనంబేడు 17 కిలోమీటర్లు వరకు ఉన్న బిటి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. 71 వ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మెగా కాంట్రాక్టు లారిలు భారీ ఎత్తున ఈ బిటి రోడ్డు పై గ్రావెల్ తొలకాలు, తారు తొలకాలు జరగడంతో ఇటీవల కురిసన వర్షాలకు బిటి రోడ్డు గుంతల మయం అయ్యింది.పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు వల్ల ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.భారీ ఎత్తున మెగా కాంట్రాక్టు లారీలు తొలకాలు జరపడంతో పెద్ద ఎత్తున దుమ్ము ఎగిసిపడడంతో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ రోడ్డు నందు సుమారు అనేక గ్రామాలు ఉన్నాయ్ ఈ లారీల నుండి వచ్చే దుమ్ము వల్ల ఎంతోమంది అనారోగ్యానికి గురి అవుతున్నారు.ఈ బిటి రోడ్డును పట్టించుకొనే నాదుడే లేడా అంటూ పలువురు విమర్శలు చేస్తున్నారు.దీంతో పునబాక గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మెగా కంపెనీ వాళ్ళతో బిటి రోడ్లు బాగుచేయాలనీ ఒప్పందం కుదుర్చుకున్నారు.ఒప్పందం కుదుర్చుకున్న నేటికీ రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో శుక్రవారం పూనబాక గ్రామం వద్ద లారీలు ఆపి నిరసన తెలిపారు.ఇప్పటికైనా మెగా కాంట్రాక్టు యాజమాన్యం రోడ్డు మరమ్మతులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూషణం,నర్రావుల లోకేష్ నాయుడు,మూరతొట్టి మురళి, పునబాక హరి పాల్గొన్నారు.

## ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలను శుక్రవారం తిరుపతిలో ఆయన విగ్రహానికి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య పేదల పాలిట పెన్నిధి సంక్షేమ పథకాలను మొట్టమొదటిగా సంజీవయ్య బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తిని, ఆయన పరిపాలన ప్రస్తుత రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సేవలను కొనియాడారు. తిరుపతిలో ఉన్న మొదటి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య విగ్రహాపార్క్ ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు, తుడా అధికారులు, దళిత నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కూలీ మృతి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎం.ఎస్ అగర్వాల్ కంపెనీ నందు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన సోను మహమ్మద్ అనే వ్యక్తి చెన్నై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.దీంతో స్థానిక ఎస్సై కె. నాగరాజు కేసు నమోదు చేశామని తెలిపారు.

## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మ రాజుల ఆలయంలో శుక్రవారం పూజ అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త పేట నీరజ రాధాకృష్ణారెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలకు ఆలయ మర్యాదలు చేశారు.

## విద్యార్థులకు విద్యా సమాగ్రి వితరణ





**ఎస్‌ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆరి మాకులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, అమృత భారతి ఫౌండేషన్ సంయుక్తంగా తెలుగు సాంస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళి చేతుల మీదుగా విద్యాసామగ్రి ని బహుకరించారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పెన్నులు పుస్తకాలు తో పాటు వేమన శతకం నీతిచంద్రిక ,వివేకానంద జీవిత సారాంశం ,లాంటి పుస్తకాలను బహుకరించారు అలాగే పాఠశాల లైబ్రరీకి తెలుగు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ చదువుకు మించిన సంపద లేదని ఇష్టపడి చదివితే అన్ని సాధ్యమే అన్నారు. తెలుగు సంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీ నాదం నాయుడు మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక దృక్పథం పెంచుకోవాలని జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులతో సాయంత్రం వరకు గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, స్థానిక సర్పంచ్ దామోదర్ నాయుడు ఉపాధ్యాయులు త్రిలోక్, హిమాచలపతి, పూర్వ విద్యార్థులు సురేష్, చాణిక్య, విజయేంద్రనాయుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి తనిఖీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం జిల్లా టీబీ, లెప్రసీ హెచ్.ఐ.వి అధికారి అదనపు డీఎంహెచ్వో డాక్టర్ వెంకట ప్రసాద్ పలమనేరు ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేశారు. అనంతరం గంగవరం పీఏసీని కూడాతనిఖీలు చేశారు. ఈ సందర్భంగా క్షయ హెచ్ఐవి, లెప్రసీ రోగులను పరీక్షించి వారికి తగిన సూచనలు సలహాలు అందించారు. ఏరియా హాస్పిటల్ లోని ల్యాబ్ వార్డులను రికార్డులను తనిఖీ చేశారు.ఆరోగ్య సిబ్బందికి రోగులను ఆప్యాయంగా పలకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ మమతా రాణి, డాక్టర్ శారద, టీబీ యూనిట్ సిబ్బంది విజయ్ కుమార్ యాదవ్, గౌతమీ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష : రూ.6 లక్షల జరిమానా

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన ముద్దాయికి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, 6 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు నిచ్చారు. టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు 25/2016 కేసులో ముంగిలిపట్టు బీటు పరిధిలో తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన జయపాల్ ను టాస్క్ ఫోర్సు అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణతో, ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కేసు విచారణ దశలో ఉండగా, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రాసిక్యూషన్ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి, శిక్ష పడేలా చేయడానికి దోహద పడ్డారు. దీంతో న్యాయమూర్తి ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, 6 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడే విధంగా కృషి చేసిన కోర్టు సిబ్బందిని టాస్క్ ఫోర్సు అధికారులు అభినందించారు. రిజర్వు అటవీ ప్రాంతంలోని విలువైన సహజ సంపదైన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్థులకు ఇది ఒక హెచ్చరికగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల బొమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రష్మిత మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కంటి చూపు మెరుగుగా ఉండాలని డాక్టర్ రశ్మితత తెలిపారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా కంటి పరీక్షలు నిర్వహించి. కంటి చూపు తక్కువగా ఉన్న వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే కంటి సమస్యలు రావని డాక్టర్ రష్మిత తెలిపారు. కంటి చూపు మందగిస్తే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి పరీక్ష నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలక్ష్మి అప్తాల్మిక్ ఆఫీసర్ మంజునాథ్, శశికళ, యమునా, రాధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మతు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** విద్యుత్తు శాఖ డీఈఈ శ్రీనివాసులు పలమనేరు వారి విన్నపం నేడు (మూడో శనివారం), విద్యుత్తు సబ్ స్టేషన్ల మరమ్మతుల కోసం రేపు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటవరకు విద్యుత్తు సరఫరా ఆఫ్ చేయడం జరుగుతుంది. కావున పలమనేరు రూరల్ మండలం ప్రజలు వినియోగదారులు విద్యుత్ అంతరాయంనకు సహకరించవలసిందిగా కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం సర్వసభ్య సమావేశం శనివారం జరుగుతుందని ఎంపీడీవో లీలా మాధురి ఒక ప్రకటనలో తెలిపారు, ఆమె మాట్లాడుతూ ఈ సర్వసభ సమావేశానికి ఎంపీపీ, ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులునాయకులు మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు.

## ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోరాదు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆటోలో నడిపే వారు ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోరాదని నగరి డిఎస్పీ మొహమ్మద్ ఆజిజ్ అన్నారు. కార్వేటినగరం మండల పరిదిలోని ఆటో డ్రైవర్ లను కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి వారికి ఆటో నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వారి యొక్క యూనిఫాం, వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్ లను పరిశీలించి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా ఆటో డ్రైవర్‌లు అతివేగంగా, అజాగ్రత్తగా వ్యవహరించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా, వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది అని తెలియజేయదమైనది. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఎస్ఐ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పోషన్ బి, పడాయి బి పై శిక్షణ....

**సిడిపిఓ సుధారాణి,,**

రామచంద్రపురం మేజర్‌న్యూస్ : చంటి పిల్లల తల్లులకు తల్లిపాలు ప్రాముఖ్యతను అంగనవాడి వర్కర్స్ వివరించాలని సిడిపిఓ సుధారాణి అన్నారు. శుక్రవారం కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ బి, పడాయి బి రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ షీలే ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించవలసిన పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల గురించి అందులో ఐదు అభివృద్ధి కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించబడుతుంది ఈ రెండు కార్యక్రమాలు ద్వారా సున్నా ఆరు సంవత్సరాలు పిల్లలలో 85% మెదడు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత, అంగన్వాడి సూపర్వైజర్లు రేవతి, హేమావతి, శ్రీదేవి, మాధురి, పావన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# బస్టాండ్ వ్యాపారులకు అండగా ఉంటాం

### - వైకాపా జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరం నందు గల కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్‌లోని చిరు వ్యాపారులకు అండగా ఉంటామని వైకాపా జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక పాత బస్టాండు ఆవరణలో చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి నేతృత్వంలో వైకాపా నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూమా కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారుల కడుపు కొట్టొద్దని, వారికి అండగా వైసీపీ నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే ఈ అంశం తమ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. టీడీపీ ప్రభుత్వం తీరు మార్చుకోక పోతే అవసరమైతే జగన్మోహన్ రెడ్డి చిత్తూరు కు వచ్చి బాధితుల పక్షాన నిలుస్తారని భూమన హామీ ఇచ్చారు. వైసీపీ చిత్తూరు ఇంచార్జ్ విజయానందరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు స్థానిక ప్రజా ప్రతినిధి వ్యవహారాన్ని తప్పు బట్టారు. పేదల అంశంలో తన పార్టీలోని సీనియర్ల అభిప్రాయాలను తీసుకొని అడుగులు వేయాలను సూచించారు. బడుగు, బలహీన, ముస్లిం, మైనార్టీ, పేద వర్గాలను రోడ్డుకు ఈడ్చటం తగదన్నారు. ఎక్కడ విలువైన భూమి కనబడితే అక్కడ పసుపు రంగు రేకులతో షెడ్లు వేస్తున్నారని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విఫలం చేయాలని అధికారులు నిన్నటి నుంచే సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసినా బాధితులు ఏ మాత్రం భయపడకుండా తమ గోడు వినిపించడానికి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనటం హర్షణీయమని కొనియాడారు. ఆరు నూరైనా తాను, వైసిపి పార్టీ బాధితుల పక్షాన నిలుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే సునీల్, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైకాపా సీనియర్ నాయకురాలు గాయత్రీ దేవి ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి : సీడీపీఓ శాంతి దుర్గ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పోషణా భీ -పడాయి భీ కార్యక్రమంపై పట్టణంలోని శ్రీ సరస్వతీ బాయి పురపాలక ఉన్నత పాఠశాలలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల పరిధి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ పిల్లల పోషణ. ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి పిల్లలు పుట్టినప్పటి నుంచి వారిలో పోషక లోపాలను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతి ఒక్కరూ పిల్లలు



ఎదుగుదలను గుర్తించి వారికి పోషకాలతో కూడిన ఆహారం అందించే విధంగా అంగన్వాడి సెంటర్‌లో పిల్లలు తల్లులకు పౌష్టిక ఆహారం గురించి అవగాహన కలిగించి.. అందరూ పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మనఅందరి మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ప్రగతి సంస్థ శ్రీ కాళహస్తి మండల్ కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం రోజున చుట్టు పక్కల గ్రామాల నుండి వివాహాలు చేసుకొనుటకు పెద్ద ఎత్తున వస్తారని వీటిలో బాల్య వివాహాలను గుర్తించి అరికట్టాలని గ్రామాలలో బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నాలు జరుగుతాయని. మీరు పని చేస్తున్న గ్రామాలలో ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి బాల్య వివాహాలను జరగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల. ప్రగతి సంస్థ రామచంద్ర. శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలాలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా దళిత తొలి ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలందించిన మహానేత దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించిన అన్నా అనిత. ఈ సందర్భంగా మాట్లాడుతూభారత రాజకీయాల్లో సామాజిక న్యాయాన్ని నిలబెట్టిన నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. సంజీవయ్య తన జీవితాంతం సామాన్య ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయానికి ఆయన అంకితభావం భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును పొందాయి. భవిష్యత్ తరాలకు, దేశ యువతకు ఆయన సాధించిన విజయాలు ఒక స్ఫూర్తి. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమానతా సిద్ధాంతాలను, తాడిత పీడిత వర్గాల ఐక్యతను ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు శంకర్ యాదవ్, రఫీ, ముని ,రాజేష్, రాము, హరి, శీను, అవినాష్ పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి డివిజన్ సౌత్ సెక్షన్ పరిది మంగళం సెక్టున్ పరిధిలో గల 33/11 కెవి టాటా నగర్ ఫీడర్, 33/11 కెవి తిమ్మినాయుడు పాలెం, 33/ 11 కెవి తిరుమల నగర్ , 33/11 కెవి పీడి నగర్, 33/11 కెవి శెట్టి పల్లి ఫీడర్లు నందు 11 కెవి లైన్‌లు, ఎల్‌టీ లైన్‌లు ట్రాన్స్ ఫార్మర్లు, ట్రికటింగు లో విద్యుత్ లైన్లకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించుటకు నిర్వహణకు నేడు ఉదయం 08.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని ఏపి.ఎస్పీ. డి.సీయాల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటిచంద్రశేఖర్ రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలోనీ ఆంతరాయన్నిగమనించిసహకరించవాలసినీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

## వీధి వ్యాపారులు సంఘం మహాసభలు జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వీధి వ్యాపారుల సంఘం జిల్లా రెండవ మహాసభలు మార్చి 4,5 తేదీలలో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ వ్యాపారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వీధి వ్యాపారులు సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను నారధ పుష్కరని, వై. యస్. ఆర్ సర్కిల్‌లో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీధి వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఫుట్ పాత్ ల మీద, వీధుల్లో, తోపుడు బండ్ల మీద, వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకొని దాదాపు 3000 వేల మందికి పైగా వీధి వ్యాపారులు స్వయం శక్తితో తమ కష్టాన్ని నమ్ముకుని ప్రజలకు కావాల్సిన నిత్యవసర వస్తువులను విక్రయిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి వైయస్ మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలో వీధి వ్యాపారులు ఎన్నో అడ్డంకులు, ఎన్నో సమస్యలు, మరెన్నో అవమానాలు ఎదుర్కొంటున్న వీధి వ్యాపారస్తులకు జరిగే దోపిడీని నివారించి, ఆర్థికంగా, స్థిరంగా వ్యాపారాలు చేసుకోవడానికి, వారికి రక్షణగా ఏర్పడిన క్రమబద్ధీకరణ చట్టం అమలు కొరకు మార్చి 4,5 తేదీలలో తిరుపతిలో జరిగే మహాసభలలో వీధి వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గోపి, ప్రజానాట్యమండలి నాయకురాలు చారుశీల, వీధి వ్యాపారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మురళి, జనార్ధన్, రజిని, లతీఫ్, రమేష్, కన్నయ్య, మెహన్ బాబు, లావణ్య, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




# మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు : కలెక్టర్

**క్యాన్సర్ ముందుగానే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స ద్వారా ప్రాణం కాపాడుకోవచ్చు: జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** క్యాన్సర్ ముందుగానే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స ద్వారా ప్రాణం కాపాడుకోవచ్చునని,మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం, మంచి జీవన విధానం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని, శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్సర్ రీసర్చ్ ( స్వీకార్) టాటా క్యాన్సర్ హాస్పిటల్ వారు క్యాన్సర్ పై అందిస్తున్న సేవలు ఎనలేనివని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ప్రపంచ క్యాన్సర్ దినం 2025 నేపథ్యంలో టాటా క్యాన్సర్ హాస్పిటల్ (స్వీకార్) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ అవగాహన 5కే వాకథాన్ మరియు సైకిల్ ర్యాలీని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి ఎంఎల్ఏ సంబంధిత టాటా క్యాన్సర్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ ప్రశాంత్, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి లతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ డే నేపథ్యంలో శుక్రవారం క్యాన్సర్ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు నివారణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు అలాగే క్యాన్సర్ వచ్చినా కూడా దానిని ముందుగానే గుర్తించడం ద్వారా ముదరకుండా చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయడం, మంచి జీవన విధానం, మంచి ఆహార అలవాట్ల ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అని పేర్కొన్నారు.






చిన్న వయసు నుండే మంచి జీవన విధానం అలవర్చుకోవాలని, జంక్ ఫుడ్ తినరాదని సూచించారు. మంచి ఆహారపు అలవాట్లు, క్రీడలు, వ్యాయామం బడి ఈడు నుండే పిల్లలు అలవర్చుకోవాలని సూచించారు. క్యాన్సర్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణ ద్వారా క్యాన్సర్ ను ముందుగానే గుర్తించి చికిత్స అందించే దిశగా చర్యలు చేపట్టిందని అన్నారు. తిరుపతి ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినం 2025 పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కలిగించడానికి అవగాహన ర్యాలీ నిర్వహించుకోవడం సంతోషించదగినదని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్యాన్సర్ తీవ్రతరం కాకుండా ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాంతకం కాకుండా చూడవచ్చు అని, మంచి జీవన విధానం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ప్రపంచ స్థాయి కొత్త టెక్నాలజీ తో మంచి చికిత్స అందిస్తున్న టాటా క్యాన్సర్ హాస్పిటల్ (స్వీకార్) వారికి అభినందనలు తెలిపారు. ర్యాలీ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానం నుండి టాటా క్యాన్సర్ హాస్పిటల్ వరకు ప్లే కార్డులు ధరించి, క్యాన్సర్ అవగాహన నినాదాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డా.శ్రీనివాసులు, పలువురు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజలు, యువత, విద్యార్థినీ విద్యార్థులు, టాటా క్యాన్సర్ హాస్పిటల్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయంలో అమ్మవారికి నోట్ల అలంకరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహు కాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నోట్లతో అలంకరించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## క్లస్టర్ సమావేశ సమయాలు మార్చండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రేపటి నుంచి జరగబోయే క్లస్టర్ మీటింగ్స్ మధ్యాహ్నం 12:30 నుండి మొదలుపెట్టడం సరికాదని, పిల్లలకు 11 గంటల 45 నిమిషాలకే భోజనం అందించి ఒక గంటలో 20 నుండి 30 కిలోమీటర్ల దూరం ఉండే క్లస్టర్ స్కూల్ లకు ఉపాధ్యాయులు వెళ్లడం, భోజనానికి కూడా సమయం కేటాయించకపోవడం శోచనీయమని తెలియజేశారు. క్లస్టర్ సమావేశాల వేళల్లో ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయుల పక్షాన ఆందోళన వ్యక్తం చేశారు.

## వైకాపా సమన్వయ కర్త నూకతోటి రాజేష్ పరామర్శ : దేవళ్ళ రోసమ్మకు నివాళి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ వైసీపీ బీసి సెల్ అధ్యక్ష్యుడు, చిన్న పాండూరు ఉపసర్పంచ్ దేవళ్ళ మహేంద్ర నాన్నమ్మ రోసమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సత్యవేడు వైకాపా సమన్వయ కర్త నూకతోటి రాజేష్ శుక్రువారం మహేంద్ర ఇంటికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మూరోసమ్మ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. సమన్వయ కర్త వెంట మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,చిన్న, తిలక్,యువజననేత వినోద్, సర్పంచ్ లు రణమయ్య, దుడ్డు వేణు, హరిబాబు రెడ్డి, ప్రభా, సురేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి భువనేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి గోపీనాథ్ ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉమాశంకర్, విద్యార్థినీ విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సేంద్రియ పద్ధతి తో మామిడి పంట సాగు చేసి మంచి దిగుబడిని సాధించాలి

### – జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





**చిన్న గొట్టుగల్లు /ఎర్రావారిపాలెం, మేజర్ న్యూస్,** : ప్రభుత్వం అందించే బిందు సేద్య రాయితీ ప్రోత్సాహాన్ని జిల్లాలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం చిన్న గొట్టిగల్లు మండలం, ఎర్రవారిపాలెం లోని ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న సీసీ రోడ్లు, బిందు సేద్య%శీ% ద్వారా సాగు చేస్తున్న మామిడి, బొప్పాయి పంట సాగు విధానాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద భాకరాపేట పంచాయతీ లోని ఎన్టీఆర్ కాలనీ సిసి రోడ్లును, అనిమల్ షెడ్స్, ఎర్రవారిపాలెం మండలం లోని పులుపుత్ర వారిపల్లె లోని సిసి రోడ్డు, ఫాగ్ హౌస్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం శ్రీనివాసులు అనే రైతుకు చెందిన మామిడి పంట సాగును పరిశీలించి క్రిమి సంహారక మందులతో కాకుండా సేంద్రీయ పద్ధతిలో మామిడి పంట దిగుబడి పెంచేలా సాగు ఉండాలని తెలిపారు. చిన్నగొట్టుగల్లుకు చెందిన నరసింహులు అనే రైతు సాగు చేసిన మామిడి పంటకు (భూగర్భ జలాలను నీరు నిల్వ) నీటి సదుపాయం లో బాగంగా ఉపాధి హామీ పథకం కింద బౌండర్ ట్రెంచేస్ విధానంను గురించి రైతును అడిగి తెలుసుకొన్నారు. బౌండర్ ట్రెంచేస్ విధానం వలన రైతులకు నీటిని ఆదా చేసుకొని సౌకర్య%శీ% కలదని, ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేబడుతున్నామని డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. విజయకుమార్ అనే రైతు బిందు సేద్య%శీ% పద్ధతిలో సాగు చేస్తున్న బొప్పాయి పంటను పరిశీలించి ఎటువంటి విధానాలు అవలంబిస్తున్నారని తెలుసుకొని ఇంకా మంచి ఫలితాలు సాధించేలా సాగు చేయాలని సూచించారు. బొప్పాయి పంటకు 1 హెక్టారుకు రూ. 24 వేలు, హెక్టారుకు మల్చింగ్ చేయడం కోసం 16 వేలు రాయితీ సదుపాయాన్ని ప్రతి రైతుకు ఇస్తున్నామని ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. షేక్ రహమత్ అనే రైతు లూప్ పద్ధతి తో బిందు సేద్య చేస్తున్న మామిడి పంటను ను పరిశీలించారు. రైతులకు 90 శాతం రాయితీ 5 ఎకరాలు కన్నా ఎక్కువగా ఉన్న రైతులకు 70 రాయితీ బిందు పరికరాన్ని రాయితీ ఇస్తున్నట్లు ఏపీఎంఐపి అధికారి సతీష్ జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. లూప్ పద్ధతి తో సాగు చేస్తున్న రైతును జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ రద్దు నిర్ణయం.. తక్షణం విరమించుకోవాలి

**-జీవో నెంబర్ 2 సవరించాలి**
**-ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు డిమాండ్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఆప్కాస్ రద్దు చేస్తానన్న అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని,జీవో నెంబర్ 2 సవరించి అందరికీ మినిమం టైమ్ స్కేలు వర్తింపజేయాలని ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి.చిన్నబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అగ్రికల్చర్ కాలేజీ మెయిన్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి.చిన్న బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయ చంద్ర మాట్లాడుతూ.. ఆప్కాస్ రద్దు చేయడం వల్ల ఒక లక్షా 20 వేల మంది నష్టం జరుగుతుందని తెలియజేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే, పారిదర్శకత లోపించి,నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది,రాజకీయ ప్రమేయం మరియు ఇతర అన్కైతిక ప్రభావం పెరుగుతుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా అమలు కాదు. అందువల్ల, ప్రభుత్వమే నేరుగా నియామక ప్రక్రియ నిర్వహించి, (ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ అవుట్ సోర్సింగ్ సంస్థ) ద్వారా ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రైవేట్ ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ నియమకాలపైన పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర ఉంది. పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసే దళారులు తయారయ్యారు. నియామకాలలో పారదర్శకత, సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వం తప్పుకోవడం,ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం ప్రభుత్వ బాధ్యత రాహిత్యానికి పరాకాష్ట. ఇప్పుడున్న సాంకేతిక విజ్ఞానంతో,సాఫ్ట్వేర్ తో పారదర్శకంగా నియమకాలు జరపడం,త్వరగా నియామకాలు పూర్తి చేయడం చాలా సులువు,అయినా ప్రభుత్వం ఈ పని చేయడానికి సిద్ధపడకపోవడం పలు ఆరోపణలకు కారణం అవుతుంది. ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లేక ముందు వివిధ డిపార్ట్మెంట్లో వివిధ కేటగిరిలను రకరకాల ఏజెన్సీలకు ముక్కలు, ముక్కలుగా విడదీసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేసింది. ఇప్పుడు మళ్లీ ఏజెన్సీ వ్యవస్థ ప్రవేశపెట్టడం అంటే..ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడమేనన్నారు. గతంలో ఉన్న ఏజెన్సీలు పీఎఫ్ చెల్లించకుండా,ఈఎస్ఐ కట్టకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగి నుంచి డబ్బులు కలెక్ట్ చేసి వాళ్ళు సొంత అకౌంట్లో డబ్బులు వేసుకొని ఉద్యోగులు డబ్బులు దోచుకుని తిన్నారు. ఇప్పటివరకు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చి, ఆయా డిపార్ట్మెంట్లు నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ యూనియన్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శంకరయ్య, ముని రాజా,వాణిశ్రీ, రమేష్, రవి, మోహన్, గురవయ్య, పరంధామయ్య, సుబ్రహ్మణ్యం, యుగంధర్, భార్గవ్ బాబు, నందు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.